## కుక్క కాటుకి చెప్పుదెబ్బ

అవి బ్రిటిష్ పరిపాలనాదినాలు. అప్పట్లో వారు హిందూదేశస్థులను బానిసల్లా చూచేవారు. కఠిన శాసనాలను మనమీద రుద్దారు. ఆ కఠిన శాసనాల్లో తెల్లవాళ్ళు ఎక్కేరైలుపెట్టెలో, నల్లవాళ్లెక్కకూడదనే దొకటి. ఒకసారి ఒక తెల్లదొర, నల్లదొర (హిందూదేశస్థుడు) కలసి రైల్లో ఒకే కంపార్టుమెంటులో ప్రయాణంచేస్తున్నారు. తెల్లదొరగారికి నల్లదొరగారి పాగా చూచేసరికి వళ్ళుమండి తీసేయమని హుకుం జారీచేశారు. కాని నల్లదొరా? తీవ్రమయిన చూపొక్కటి విసరి తెల్లదొరని నిరుత్తరుడ్ని చేసాడు. కాని దొరకి కోపం లావయిపోయింది. నల్లదొర పాగా తీసి బైటపెట్టి స్నానంకోసం లోపలికెళ్లేసరికి పాగా విసిరి పుచ్చుకున్నాడు. ఈ సంగతి గ్రహించి నల్లదొర, తెల్లదొర నిద్రపోతూంటె అతని హేటు విసిరేశాడు. దొరగారు లేచి టోపీ యేదని ప్రశ్నిస్తే; బహుశా నా పాగా వెతకడానికే వెళ్లివుంటుందని జబాబిచ్చాడు నల్లదొర. తెల్లదొర గప్‌చిప్‌గా నోరు మూసుకున్నాడు.

ఆకెళ్ల వెంకటరెడ్డిశాస్త్రి

* * *

## బాలవినోదం

రచన: వేట్రోలు సూర్యారావు

*

కారం — కారం

(1) ఆకృతి
(2) కోలాహలం
(3) ఏనుగ అరవు
(4) ప్రేమ
(5) విరోధికి మనం చేసేది
(6) మిత్రునకు మనం చేసేది.

ఈ పైనుండే మాటలకు అర్థాలు వ్రాస్తే చివరున కారం అనే పదం వస్తూంటుంది.

(జవాబులు ౧౦-వ పేజీలో)

## తేలుకుట్టిన దొంగ

మా స్నేహితులంతా మరదలుపెళ్లి సినిమాకు వెళ్లదా మనుకుంటున్నారు. నన్ను కూడా రమ్మన్నారు. నేను సరే అన్నాను. తర్వాతఆలోచించాను డబ్బు లేవని. అమ్మనుగాని, నాన్నను గాని అడిగితే వారం రోజుల క్రిందటే కదా వెళ్ళిందంటారు. ఇంటికి వెళ్ళాను. అమ్మ సీసా ఒక రూపాయి యిచ్చి కొబ్బరినూనె తెమ్మంది. ఇదే చాన్సురా అనుకొని సీసా అక్కడ విసరివేసి ఇంటికి తిరిగివెళ్ళి అమ్మతో నూనె తెస్తుంటె ఎవరో సైకిలుమీద వచ్చి డ్యాష్ యిచ్చారని చెప్పాను. అమ్మ నాలుగు చివాట్లేసి ఇక డబ్బులు లేవు రేపు తెచ్చుకుందామంది. నేను లోన సంతోషముతో నా చొక్కా, ప్యాంటు విడచి గోడకు తగిలించి స్నానము చేస్తున్నాను. మాతమ్ముడు వచ్చి నా జేబులోని రూపాయి తీసికొనిపోతున్నాడు. ఇప్పుడు వాణ్ణి నా జేబులో రూపాయి తీశాడని అమ్మతో చెప్పితే అమ్మ రూపాయి ఎక్కడిదని అడుగుతుంది. అప్పుడు నాగుట్టు బయటపడుతుంది. ఇంకేం చేస్తాను తేలుకుట్టిన దొంగలాగ అయింది నాపని.

దొప్పలపూడి సాంబశివరావు

* * *

## దునియా

సమయం రాత్రి పది గంటలు. మొదటిఆట "మా" చూసి కాస్త కాఫీ త్రాగుదామని రాజ్‌కమల్‌లోకివెళ్లేను. కాఫీ త్రాగి ఇవతలకొచ్చి సిగరెట్టు కాల్చుకుంటూ రేడియోఫోనురికార్డులు వింటూ నుంచున్నాను. ఇంతలో ఒక బేబీఆస్టిన్ వచ్చి హోటల్ ముందర ఆగింది. అందులో ఇద్దరు నవయువకులున్నారు! ట్వీడ్‌ప్యాంట్లు సిజర్ సిగరెట్లు వాసనేసంది. వారిలో ఒకతడు కారులోనుంచే సర్వర్ని పిలిచి రెండు కాఫీ తెమ్మని ఆజ్ఞాపించాడు. సర్వర్ కాఫీ తెచ్చింతర్వాత మంచినీళ్లు తెమ్మని ఆజ్ఞాపించేడు. సర్వర్ ఇలా హోటల్ లోకి వెళ్ళేడో లేదో, ఆ నవయువకులు కాఫీకప్పులతో సహా 50 మైళ్లవేగంతో కారుని పోనిచ్చేరు. ఆ ఫార్సు అంతా చూస్తూనుంచున్న నేను స్తన్నయ్యాను. నోట్లో సిగరెట్టుచుర్రుమంది "దునియా బదల్ రహీహై అంసూబహానేవాలే" అని లతా మంగేష్కర్ పాడుతోంది. ప్రపంచంలో ఇటువంటి మహానుభావులు గూడ వున్నారా అనుకుంటూ బ్యాచిలర్స్ క్వార్టర్స్‌కి జేరుకున్నాను.

బుద్ధవరపు కృష్ణ

* * *

## దెబ్బకు దెబ్బ

ఒక రైతు తనగ్రామంనుంచి మద్రాసుకి తనమిత్రుని చూచుటకు వెళ్లాడు. అతడు సెంట్రల్‌స్టేషన్‌దగ్గర దిగి తన మిత్రుని యిల్లు ఎచ్చటనని తెలియక అలా కొద్దిసేపు చూచాడు. ఆ సమీపం ఒక పోలీసు నిలుచుకొని వుండుట చూచి అతనిదగ్గిరకెళ్లి నిలబడి అడుగు సమయములో పోలీసు అతని తలమీద నాలుగుదెబ్బలు కొట్టాడు. అది చూచి అతడు వినయముతో ఇలా ప్రశ్నించాడు:—

రైతు:—ఏమండీ నేనేమి చేశాను? నన్ను మీరెందుకు కొట్టారు.

పోలీసు:—ఏమిటి అనుకున్నావు. నా తలమీద చూడు టోపీ దీన్ని పెట్టుకుంటే ఇతరులను కొట్టమంటుంది.

అది విని రైతు చాల సిగ్గుపడి పోలీసు వెనుకనే పోయాడు. ఆపోలీసు కాఫీహోటల్లోకి పోయి ఏమో తెమ్మని చెప్పి మేజామీద టోపీపెట్టాడు. అది చూచి రైతు టోపీని తగిలించుకొని పోలీసుని పదిహేను దెబ్బలు కొట్టాడు. అది చూచి జనులు ఎందుకు కొట్టినావని అడుగగా పోలీసుటోపీ పెట్టుకొంటే కొట్టమంటుందని ఆ రైతుపోలీసుచెప్పాడు. అది విని నవ్వుతూ వెళ్ళిపోయారు.

మయిలా వెంకటక్రిష్ణయ్య